# సూరత్‌లో మొదటి వర్తక స్థావరం ఏర్పాటు చేసిన యురోపియన్లు ఎవరు?

**జనరల్ స్టడీస్**
**ఇండియన్ హిస్టరీ**
**ప్రత్యేకం**

## బ్రిటిషర్ల కాలంలో భారతదేశం

**1. భారతదేశానికి సముద్రమార్గం కనుగొనడానికి ప్రయత్నించిన మొదటి వ్యక్తి ఎవరు?**
ఎ) బార్తలోమియా డయాజ్
బి) వాస్కోడగామా
సి) హెన్రీ  డి) జామెరిన్

**2. యురోపియన్లు – భారతదేశంలో వారి ప్రధాన స్థావరాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**

| జాబితా – 1 | జాబితా – 2 |
|---|---|
| 1. పోర్చుగీస్‌వారు | a. కొచ్చిన్, గోవా |
| 2. ఫ్రెంచ్‌వారు | b. పాండిచ్చేరి |
| 3. బ్రిటిషర్లు | c. కలకత్తా |
| 4. డచ్‌వారు | d. పులికాట్, నాగపట్నం |
| 5. డేన్లు | e. శ్రీరాంపూర్ |

ఎ) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
బి) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
సి) 1-d, 2-c, 3-a, 4-b, 5-e
డి) 1-c, 2-a, 3-e, 4-d, 5-b

**3. ఫ్రెంచ్ వర్తక సంఘాన్ని స్థాపించింది ఎవరు?**
ఎ) 14వ లూయీ  బి) కోల్బర్ట్
సి) 15వ లూయీ  డి) 16వ లూయీ

**4. ఆంగ్లేయులకు మచిలీపట్నంలో వర్తక స్థావరం నిర్మాణానికి అనుమతి ఇచ్చిన పాలకుడు ఎవరు?**
ఎ) తానీషా  బి) సుల్తాన్ కులీ
సి) మహమ్మద్ కులీ
డి) అబ్దుల్లా కుతుబ్‌షా

**5. కింది వాటిలో భారతదేశంలో ఆధిపత్యం కోసం ఆంగ్లేయులు, ఫ్రెంచివారికి మధ్య జరిగిన యుద్ధాలు ఏవి?**
ఎ) మైసూరు యుద్ధాలు
బి) మరాఠా యుద్ధాలు
సి) సిక్ యుద్ధాలు
డి) కర్ణాటక యుద్ధాలు

**6. పోర్చుగీసువారితో స్నేహ సంబంధాలు సాగించిన ప్రముఖ భారతీయ పాలకుడు ఎవరు?**
ఎ) శ్రీకృష్ణదేవరాయలు
బి) జహంగీర్  సి) రెండో దేవరాయలు
డి) మహమ్మద్ షా

**7. భారతదేశానికి సముద్రమార్గం కనుగొన్న వాస్కోడగామా మొదట ఏ తీరానికి చేరుకున్నాడు?**
ఎ) కాలికట్  బి) కొచ్చిన్
సి) కన్ననూర్  డి) గోవా

**8. సముద్ర ఆధిపత్యం కోసం 'నీలి నీటి విధానం' (Blue Water Policy) అనుసరించిన పోర్చుగీసు గవర్నర్ ఎవరు?**
ఎ) ఆల్బూకర్క్
బి) ఫ్రాన్సిస్–డి–ఆల్మడా
సి) నునా డి కన్హా
డి) పైన పేర్కొన్న ఎవరూ కాదు

**9. భారతదేశంలో మొదటిసారిగా క్రైస్తవ మత వ్యాప్తి కోసం వచ్చిన జెసూట్ మతాచార్యుడు ఎవరు?**
ఎ) సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్
బి) సెయింట్ థామస్
సి) సెయింట్ జార్జ్
డి) సెయింట్ విలియం

**10. సూరత్‌లో మొదటి వర్తక స్థావరం ఏర్పాటు చేసిన యురోపియన్లు ఎవరు?**
ఎ) బ్రిటిషర్లు  బి) ఫ్రెంచ్‌వారు
సి) ఎ, బి  డి) ఎవరూ కాదు

**11. కింద పేర్కొన్న వారిలో భారతదేశంలో ప్రవేశించిన మొదటి ఆంగ్లేయుడు, కొంకణీ భాషలో రచనలు చేసిన వ్యక్తి ఎవరు?**
ఎ) ఫాదర్ థామస్ స్టీవెన్స్
బి) మిల్డెన్ హాల్  సి) రాల్ఫ్ పిచ్
డి) కెప్టెన్ హాకిన్స్

**12. ఆంగ్లేయులకు ఏ సంధి వల్ల బెంగాల్‌లో దివానీ హక్కులు లభించాయి?**
ఎ) అలీనగర్ సంధి
బి) అలహాబాద్ సంధి
సి) బర్కర్ సంధి  డి) లక్నో సంధి

**13. బ్రిటిష్ చక్రవర్తి మొదటి జేమ్స్.. వర్తక అనుమతి కోసం మొగల్ చక్రవర్తి జహంగీర్ ఆస్థానానికి ఎవరిని పంపించాడు?**
ఎ) కెప్టెన్ హాకిన్స్ (1608)
బి) సర్ థామస్ రో (1615)
సి) ఎ, బి
డి) పైన పేర్కొన్న ఎవరూ కాదు

**14. భారతదేశంలో యురోపియన్ల ప్రముఖ వర్తక స్థావరాలు, వాటిని అభివృద్ధి చేసిన వ్యక్తులకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?**
ఎ) మద్రాసు – ఫ్రాన్సిస్ డే
బి) కలకత్తా – జాబ్ చార్నోక్
సి) బొంబాయి – ఆక్సిన్‌డన్
డి) పైవన్నీ

**15. ఆంగ్లేయులు ఏ కుతుబ్‌షాహీ పాలకుడి నుంచి 'సువర్ణ ఫర్మానా'ను పొందారు?**
ఎ) అబ్దుల్లా కుతుబ్‌షా
బి) సుల్తాన్ కులీ
సి) మహమ్మద్ కుతుబ్‌షా
డి) కులీ కుతుబ్‌షా

**16. యుద్ధాలు – వాటి ప్రత్యేకతలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**
**జాబితా – 1**
1. ప్లాసీ యుద్ధం (1757)
2. వందవాసి యుద్ధం (1760)
3. బక్సార్ యుద్ధం (1764)
4. 3వ మైసూర్ యుద్ధం (1790–94)
5. 3వ ఆంగ్లో మరాఠా యుద్ధం (1817–18)

**జాబితా – 2**
a. బ్రిటిష్ సామ్రాజ్య స్థాపన
b. ఫ్రెంచ్ ప్రాబల్యం అంతం
c. మొగల్ చక్రవర్తి ప్రాబల్యం కోల్పోయాడు
d. టిప్పు సుల్తాన్ అవమానకరమైన శ్రీరంగపట్నం సంధి షరతులకు అంగీకరించాడు
e. పీష్వా పదవిని రద్దు చేశారు

ఎ) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
బి) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
సి) 1-b, 2-d, 3-e, 4-a, 5-c
డి) 1-c, 2-e, 3-a, 4-b, 5-d

**17. కొంత మంది ఆంగ్లేయుల మరణానికి కారణమైన చీకటి గది ఉదంతం గురించి కింది వాటిలో సరైన వాక్యం ఏది?**
ఎ) 1756 జూన్ 20న కలకత్తాలో జరిగింది
బి) ఈ సంఘటనను హాల్‌వెల్ వెలుగులోకి తెచ్చాడు
సి) బెంగాల్ నవాబు సిరాజ్–ఉద్దౌలా దీనికి బాధ్యుడు
డి) పైవన్నీ

**18. ద్వంద్వ ప్రభుత్వం గురించి కింది వాటిలో సరైంది ఏది?**
ఎ) రాబర్ట్ క్లైవ్ బెంగాల్‌లో 1765లో ప్రవేశపెట్టాడు
బి) దీని ప్రకారం ఆంగ్లేయులకు దివానీ హక్కు (పన్ను వసూలు), బెంగాల్ నవాబుకు నిజామత్ (పరిపాలన) హక్కు లభించాయి
సి) 1773లో వారన్ హేస్టింగ్స్ దీన్ని రద్దు చేశాడు
డి) పైవన్నీ

**19. ప్లాసీ యుద్ధం (1757 జూన్ 23) జరిగిన సంవత్సరంలోనే ఆంధ్రా ప్రాంతంలో జరిగిన ప్రముఖ యుద్ధం ఏది?**
ఎ) బొబ్బిలి యుద్ధం
బి) పద్మనాభ యుద్ధం
సి) పల్నాడు యుద్ధం
డి) పైవేవీ కావు

**20. బ్రిటిష్ సామ్రాజ్య స్థాపనలో భాగంగా జరిగిన యుద్ధాలు, కుదుర్చుకున్న సంధులను సరైన క్రమంలో జతపరచండి.**



**జాబితా – 1**
1. మొదటి కర్ణాటక యుద్ధం
2. 3వ కర్ణాటక యుద్ధం
3. మొదటి మైసూర్ యుద్ధం
4. 2వ మైసూర్ యుద్ధం
5. 3వ మైసూర్ యుద్ధం

**జాబితా – 2**
a. ఎక్స్–లా–షాపెల్ సంధి
b. పారిస్ సంధి
c. మద్రాసు సంధి
d. మంగుళూరు సంధి
e. శ్రీరంగపట్నం సంధి

ఎ) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
బి) 1-e, 2-b, 3-c, 4-d, 5-a
సి) 1-d, 2-e, 3-c, 4-a, 5-b
డి) 1-c, 2-a, 3-e, 4-b, 5-d

**21. ఆర్కాట్ వీరుడిగా పేరొందిన బ్రిటిష్ అధికారి ఎవరు?**
ఎ) వాన్ సిటార్ట్  బి) రాబర్ట్ క్లైవ్
సి) వెర్లెల్స్  డి) కార్టియర్

**22. గవర్నర్ జనరల్స్, వారి ప్రత్యేకతలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**
**జాబితా – 1**
1. వారన్ హేస్టింగ్స్
2. కారన్ వాలీస్
3. లార్డ్ వెల్లస్లీ
4. విలియం బెంటిక్
5. లార్డ్ డల్హౌసీ

**జాబితా – 2**
a. బెంగాల్ మొదటి గవర్నర్ జనరల్
b. శాశ్వత భూమిశిస్తు విధానం (1793)
c. సైన్య సహకార పద్ధతి (1798)
d. భారతదేశ మొదటి గవర్నర్ జనరల్
e. రాజ్య సంక్రమణ సిద్ధాంతం

ఎ) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
బి) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
సి) 1-d, 2-e, 3-b, 4-a, 5-c
డి) 1-c, 2-a, 3-b, 4-e, 5-d

**23. డల్హౌసీ తన 'రాజ్య సంక్రమణ సిద్ధాంతం' ద్వారా మొదటగా ఏ స్వదేశీ రాజ్యాన్ని ఆక్రమించాడు?**
ఎ) ఝాన్సీ  బి) సతారా
సి) ఉదయ్‌పూర్  డి) సంబల్‌పూర్

**24. ఏ చట్టం ద్వారా 'బెంగాల్ గవర్నర్ జనరల్' పదవిని 'భారత గవర్నర్ జనరల్'గా మార్చారు?**
ఎ) 1773 రెగ్యులేటింగ్ చట్టం
బి) 1784 పిట్స్ ఇండియా చట్టం
సి) 1813 చార్టర్ చట్టం
డి) 1833 చార్టర్ చట్టం

**25. సర్ విలియం జోన్స్ 1784లో 'ఏషియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్'ను స్థాపించినప్పుడు అతడికి సహాయం చేసిన గవర్నర్ జనరల్ ఎవరు?**
ఎ) కారన్‌వాలీస్  బి) వారన్ హేస్టింగ్స్
సి) లార్డ్ హేస్టింగ్స్  డి) వెల్లస్లీ

**26. ఫ్రాన్స్ నాయకుడు నెపోలియన్ సహాయం పొందడానికి ప్రయత్నించిన భారతీయ పాలకుడెవరు?**
ఎ) టిప్పుసుల్తాన్  బి) హైదరాలీ
సి) కృష్ణరాజ్ వడయార్
డి) శివాజీ

**27. సైన్య సహకార పద్ధతికి ఆమోదం తెలిపిన మొదటి భారతీయ పాలకుడు ఎవరు?**
ఎ) షాదత్ అలీ – అయోధ్య
బి) నిజాం అలీ – హైదరాబాద్
సి) పీష్వా – మహారాష్ట్ర
డి) షా ఆలం – మొగల్స్

**28. పీష్వా 1802లో కుదిరిన ఏ సంధి ద్వారా సైనిక సహకార పద్ధతిని ఆమోదించాడు?**
ఎ) సుర్జి అర్జుగావ్ సంధి
బి) దేవ్‌గావ్ సంధి  సి) బేస్సిన్ సంధి
డి) యాండబూ సంధి

**29. సైనిక సహకార సంధిలో భాగంగా నిజాం.. బ్రిటిషర్లకు ఇచ్చిన దత్త మండలాలు ఏవి?**
ఎ) కర్నూలు  బి) కడప
సి) బళ్లారి, అనంతపురం
డి) పైవన్నీ

**30. క్రీ.శ.1800లో కలకత్తాలో అడ్మినిస్ట్రేటివ్ కళాశాల అయిన 'ఫోర్ట్ విలియం కళాశాల'ను స్థాపించింది ఎవరు?**
ఎ) వెల్లస్లీ  బి) ఎలెన్ బరో
సి) లార్డ్ అమ్హరెస్ట్  డి) జాన్ షోర్

**31. భారత్‌లో యురోపియన్ పాలనా విధానం, సివిల్ సర్వీసెస్ విధానాలను ప్రవేశపెట్టిన గవర్నర్ జనరల్ ఎవరు?**
ఎ) లార్డ్ హేస్టింగ్స్  బి) కారన్‌వాలీస్
సి) విలియం బెంటిక్
డి) డల్హౌసీ

**32. భారత్‌లో ఆంగ్లవిద్యకు 'మాగ్నాకార్టా'గా ఏ నివేదికను పేర్కొంటారు?**
ఎ) హంటర్ నివేదిక
బి) మెకాలే నివేదిక
సి) ఉడ్ నివేదిక  డి) రీడ్ నివేదిక

**33. గవర్నర్ జనరల్స్, వారికి సంబంధించిన ప్రముఖ సంస్కరణలను సరైన క్రమంలో జతపరచండి.**
**జాబితా – 1**
1. కోడ్ ఆఫ్ హిందూ లా
2. సతీసహగమనం రద్దు చట్టం (1829)
3. గోండులలో నరబలి ఆచారం రద్దు
4. పత్రికా స్వేచ్ఛ
5. వితంతు పునర్వివాహ చట్టం (1856)

**జాబితా – 2**
a. వారన్ హేస్టింగ్స్
b. విలియం బెంటిక్
c. లార్డ్ హార్డింజ్
d. చార్లెస్ మెట్‌కాఫ్
e. లార్డ్ డల్హౌసీ

ఎ) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
బి) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
సి) 1-d, 2-a, 3-c, 4-b, 5-e
డి) 1-c, 2-a, 3-d, 4-e, 5-b

**34. డల్హౌసీ ఏర్పాటు చేసిన వాటికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?**
1) మొదటి రైలు మార్గం (బొంబాయి నుంచి థానే) – 1853
2) మొదటి టెలిగ్రాఫ్ మార్గం (కలకత్తా నుంచి ఆగ్రా) – 1853
3) పోస్టల్ శాఖ – 1853
4) ప్రజా పనుల శాఖ (Public Works Departments) స్థాపన

ఎ) 1, 2, 3  బి) 1, 2
సి) 2, 3, 4  డి) 1, 2, 3, 4

**35. 'డౌన్‌వర్డ్ ఫిల్టరేషన్ థియరీ' దేనికి సంబంధించింది?**
ఎ) న్యాయ వ్యవస్థ  బి) విద్య
సి) పరిపాలన  డి) రెవెన్యూ

**36. భారతదేశ మొదటి వైస్రాయ్, చివరి గవర్నర్ జనరల్ ఎవరు?**
ఎ) లార్డ్ కానింగ్  బి) లార్డ్ ఎల్జిన్
సి) జాన్ లారెన్స్
డి) లార్డ్ నార్త్‌బ్రూక్

**37. కింది వాటిలో సరైంది ఏది?**
ఎ) స్థానిక సంస్థల పితామహుడు – రిప్పన్
బి) 1871లో లార్డ్ మేయో కాలంలో భారత్‌లో మొదటిసారిగా జనాభా గణాంకాలు సేకరించారు
సి) భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన సమయంలో వైస్రాయ్ – డఫ్రిన్
డి) పైవన్నీ

**38. కర్జన్ చేపట్టిన చర్యలకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?**
1. బిహార్‌లోని పూసాలో వ్యవసాయ పరిశోధన సంస్థ స్థాపన
2. వాయవ్య సరిహద్దు రాష్ట్రం(NWFP) ఏర్పాటు
3. టిబెట్, భారత్ మధ్య మెక్‌మోహన్ సరిహద్దు రేఖ ఏర్పాటు
4. భారత పురావస్తు శాఖ ఏర్పాటు
5. బెంగాల్ విభజన

ఎ) 1, 2, 3
బి) 1, 2, 3, 4
సి) 1, 2, 3, 4, 5
డి) 2, 3, 4

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) ఎ | 2) ఎ | 3) బి | 4) సి | 5) డి |
| 6) ఎ | 7) ఎ | 8) బి | 9) ఎ | 10) సి |
| 11) ఎ | 12) బి | 13) సి | 14) డి | 15) ఎ |
| 16) ఎ | 17) డి | 18) డి | 19) ఎ | 20) ఎ |
| 21) బి | 22) ఎ | 23) బి | 24) డి | 25) బి |
| 26) ఎ | 27) బి | 28) సి | 29) డి | 30) ఎ |
| 31) బి | 32) సి | 33) ఎ | 34) డి | 35) బి |
| 36) ఎ | 37) డి | 38) సి | | |

Current Affairs Mobile App
Updated Version
Daily, Weekly, Monthly Updates and Bit banks
సాక్షి SAKSHI EDUCATION
Also Find
GENERAL ESSAYS, GENERAL KNOWLEDGE AND JOBS
www.sakshieducation.com
App Store | GOOGLE PLAY